# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 226 | విశాఖపట్నం | 17-5-2026 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణరావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 226 | VISAKHAPATNAM | 17-5-2026 SUNDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



SBI

PATHAKAM NEWS

SCAN & PAY

UPI ID: 44576280686@sbi

BHIM | UPI | yono SBI | BHIM SBI Pay | G Pay | Paytm | Pay




3లో

## భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోంది: మోడీ



5లో

## రైతుల నెత్తిన ఎరువు ధరల భారం..



6లో

## ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారా..?



## మన్యంలోని చాలా గిరిజన గ్రామాల్లో..

# దాహం కేకలు!

**పాడేరు, పతాకం న్యూస్:** మన్యంలోని అధిక గ్రామాల్లో గిరిజనం తాగునీటికి అల్లాడుతోంది. ప్రస్తుతం ఎండలు తీవ్రం కావడంతో నీటి సమస్య మరింత అధికమైంది. కాని గిరిజనుల దాహం కేకలు పాలకులు, అధికారులకు వినిపించని పరిస్థితి కొనసాగుతున్నది. దీంతో గిరి పల్లెల్లోని మహిళలకు తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఏజెన్సీ వ్యాప్తంగా 244 గ్రామ పంచాయతీల పరిధిలో 3,803 గ్రామాల్లో ఒక లక్షా 55 వేల 756 గిరిజన కుటుంబాలున్నాయి. వాటిలో 2,025 గ్రామాల్లో పూర్తిగా, 1,778 గ్రామాల్లో పాక్షిక తాగునీటి సదుపాయాలున్నాయని అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అలాగే ఏజెన్సీలో ప్రస్తుతం అన్ని గ్రామాలకు ఏదో రకమైన తాగునీటి సదుపాయం ఉందనేది అధికారుల వాదన కాగా, నేటికీ సగానికిపైగా పల్లెల్లో తాగునీటి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారనేది క్షేత్ర స్థాయి వాస్తవం. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ వంటివి కాగితాలకే పరిమితమవ్వగా, నిధులు సక్రమంగా విడుదల కాని పరిస్థితుల్లో జల్ జీవన్ మిషన్ వంటివి ఆచరణలోకి రాని దుస్థితి ఏర్పడింది. దీంతో అన్ని విధాలా గిరిజనానికి తాగునీటి కష్టాలు తప్పడం లేదు. మన్యంలోని గిరిజనులకు తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు 3,129 చేతి బోర్లు, 2,200 సింగిల్ విలేజ్ తాగునీటి పథకాలు, 10 బహుళ గ్రామ తాగునీటి పథకాలు, 750కి పైబడి సోలార్ నీటి పథకాలున్నాయి. వాస్తవానికి ఏజెన్సీ వ్యాప్తంగా 3,803 గ్రామాలుండగా 6,089 తాగునీటి (నీటి పథకాలు, బోర్లు)వనరులున్నాయి. అయినప్పటికీ సగానికిపైగా గిరిజన పల్లెల్లోని ప్రజలు గ్రామాలకు సమీపంలో ఉన్న ఊటగెడ్డలపైనే ఆధారపడుతున్నారు. గామీణ నీటి సరఫరా విభాగం నిర్మిస్తున్న తాగునీటి పథకాలు నాణ్యతగా లేకపోవడంతో ధీర్ఘకాలం పనిచేయడం లేదనేది ప్రధాన ఆరోపణ. దీంతో నీటి పథకం నిర్మించిన ఒకటి లేదా రెండు సంవత్సరాల్లోనే మూలకు చేరుతున్నది. ఫలితంగా గ్రామాల్లో నీటి పథకాలున్నా.. ప్రజలకు నీరందని దుస్థితి కొనసాగుతున్నది. అలాగే పల్లెల్లో నీటి పథకాలను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్మిస్తుండగా, వాటి నిర్వహణ బాధ్యత పంచాయతీది. కాని తాగునీటి పథకాల వైపు పంచాయతీలు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఎక్కడికక్కడ తాగునీటి పథకాలు మరమ్మతులకు గురై మూలకు చేరుతున్నాయి. ఉదాహరణకు ముంచంగిపుట్టు మండలం సుజనకోటలో రూ.3 కోట్లతో బహుళప్రయోజన నీటి పథకం నిర్మించారు. కాని దానికి సరైన నిర్వహణ లేకపోవడంతో మూలకు చేరింది. ఇలా ఏజెన్సీలో పదుల సంఖ్యలో నీటి పథకాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. ఇవే కాకుండా సోలార్ ఆధారంగా పనిచేసే నీటి పథకాల (తరువాయి 2వ పేజీలో)

# పిల్లలే సంపద: చంద్రబాబు

- మూడో బిడ్డకు రూ.30 వేలు.. నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం
- నరసన్నపేటలో సీఎం చంద్రబాబు

2లో





'బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు' తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ సూర్యకాంత్

2లో

## ప్రధాని పిలుపుతోనే ఆన్‌లైన్‌లో

# టీడీపీ మహానాడు: కొల్లు



**కృష్ణా జిల్లా, పతాకం న్యూస్:** పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ (తరువాయి 2వ పేజీలో)

## పీఎం, సీఎం ఆదేశాలతో ఇంధన పొదుపుపై

# ప్రత్యేక ఫోకస్: గొట్టిపాటి



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్‌ను తయారుచేసుకుని వినియోగించుకోవాలని (తరువాయి 2వ పేజీలో)

## ఘోర రోడ్డు ప్రమాదంలో

# ఐదుగురు మృతి



**కాకినాడ, పతాకం న్యూస్:** కూలీల ఆటోను టిప్పర్ ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందిన ఘటన శనివారం తెల్లవారుజామున కాకినాడలో జరిగింది. కాకినాడ రూరల్ మండలం చీడిగ బైపాస్ వద్ద ఉపాధి హామీ పనులకు వెళుతున్న కూలీల ఆటోను వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టడంతో ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మరణించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతులు సత్యవతి, కృష్ణవేణి, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.



## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: మోడీకి కవిత లేఖ

4లో


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### నిజాలు..

గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 2025-26 ఆర్థిక సంవత్సరం నికర ఆదాయ వ్యయాల వివరాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రభుత్వ ఆర్థిక పని తీరు, దాని శక్తి సామర్థ్యాల గురించి ప్రభుత్వం ఎంత గొప్పగా ప్రచారం చేస్తున్నా కాగ్ వెల్లడించిన రెండేళ్ల ఆదాయ వ్యయాల గణాంకాలు చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉన్నట్లు వెలడవుతున్నది. స్థూల ఉత్పత్తి, సంపద పెరుగుతున్నా దానికి అనుగుణంగా ప్రభుత్వ రాబడులు రావడం లేదన్నది స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి 2024-25లో రూ.2.50 లక్షల కోట్లు, 2025-26లో రూ.2.55 లక్షల కోట్లు ఆదాయం (రాష్ట్ర సొంత ఆదాయ వనరులు, కేంద్రం నుండి పన్నుల వాటా, గ్రాంట్లు, అప్పులు కలిపి) సమకూరింది. ఇందులో రాష్ట్రం సొంత పన్నులు, పన్నేతర ఆదాయాలు రెండేళ్లలో వరుసగా రూ.లక్షా 11 వేల కోట్లు, రూ.లక్షా 17 వేల కోట్లు మాత్రమే వచ్చింది. బడ్జెట్ ప్రతిపాదిత అంచనాల్లో 81 శాతానికి మించి స్థూల ఆదాయ రాబడులు రాలేదు. రాష్ట్ర వృద్ధి రేటు రెండంకెల స్థాయికి పెరిగింది, రాష్ట్ర స్థూల ఉత్పత్తి గతేడాది రూ.18 లక్షలకు పైగా చేరిందని అంచనా వేశారు. ఈ రెండిటి చుట్టే రాష్ట్ర ప్రభుత్వం జపం చేస్తున్నా దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మాత్రం పెరగడం లేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జి.ఎస్.డి.పి)లో రాష్ట్ర ఆదాయం 7 శాతానికి మించి రెండేళ్లలో రాలేదు. దీనికి ఒక ముఖ్యమైన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పెట్టుబడిదారులకు పన్నులు, ఇతర అనేక రూపాల్లో రాయితీలు ఇవ్వడం వల్ల స్థూల ఉత్పత్తి పెరిగినా, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దానికి అనుగుణంగా పెరగటం లేదు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా జీఎస్టీ, అమ్మకపు పన్ను, విద్యుత్ చార్జీల రాయితీలు పెట్టుబడిదారులకు 10 నుండి 15 ఏళ్ల పాటు ఇస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కూడా ఈ రాయితీలు ఇచ్చింది. వివిధ పేర్లతో వేల కోట్ల విలువ చేసే రైతుల భూములను కూడా బలవంతపు భూసేకరణ చేసి ప్రైవేట్ పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నది. కంపెనీలకు ఎకరం 99 పైసలకే భూమి కేటాయిస్తున్నారు. సోలార్, పవన, హైడ్రో విద్యుత్ పేర కంపెనీలకి వేల ఎకరాలు ధారాదత్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానా కోల్పోతున్నది. అలాగే చౌకగా భూమి పొందిన సంస్థలకు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలు, నాలా వంటి చార్జీలను కూడా మినహాయిస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లను పరిశీలిద్దాం. ఈ రెండు పరిశ్రమలకు 15 ఏళ్లు పాటు రాష్ట్ర జీఎస్టీ మినహాయిస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానా ఏడాదికి టర్నోవర్‌లో 18 శాతం చొప్పున పన్ను ఆదాయం కోల్పోతున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్ 55 లక్షల టన్నుల ఉత్పత్తి టర్నోవర్‌కి ఏడాదికి సుమారు జీఎస్టీ కింద రాష్ట్రానికి రూ.2400 కోట్లు పన్ను చెల్లిస్తున్నది. మిట్టల్ స్టీల్‌ప్లాంటు మొదటి దశ 73 లక్షల లక్షల టన్నుల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారు. ఉత్పత్తి ప్రారంభమైతే దాని టర్నోవర్ మీద సుమారు ఏడాదికి రూ.3800 కోట్లు జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. సామర్థ్యం రెండు లక్షల 20 వేల టన్నులకు పెరిగితే అప్పుడు రూ.11400 వేల కోట్లకు పైగా ఏడాదికి జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. కానీ మిట్టల్ స్టీల్‌పాంట్ వల్ల రాష్ట్ర ప్రభుత్వ 15 ఏళ్ల కాలంలో మొదటి దశ ఉత్పత్తిలోనే (విస్తరణ కాకుండా) ప్రభుత్వం సుమారు రూ.57 వేల కోట్లు ఒక్క జీఎస్టీ రూపంలోనే నష్టపోతుంది. గూగుల్ డేటా సెంటర్ వల్ల కూడా ఇంతకన్నా ఎక్కువే ప్రభుత్వ ఖజానా కోల్పోతుంది. అదే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రస్తుత సామర్థ్యంలో రాబోయే 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క జీఎస్టీ రూపంలో సుమారు రూ.36 వేల కోట్లు చెల్లిస్తుంది. అంతే కాదు, విశాఖ స్టీల్‌ప్లాంట్ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే విద్యుత్‌కి యూనిట్‌కి 8 రూపాయల చొప్పున చెల్లిస్తున్నది. ఏడాదికి (సొంత విద్యుత్ ఉత్పత్తి మినహాయించి) సుమారు 1200 కోట్లు చెల్లిస్తున్నది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న డిస్కంలు లాభం పొందుతున్నాయి. ప్రజల గృహ అవసరాలకు, పేదలకు క్రాస్ సబ్సిడీ కింద తక్కువ రేట్లకే విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నాయి. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభం అయితే ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను ఒక్క రూపాయికే సరఫరా చేయాల్సి వుంటుంది. దీనివల్ల ప్రభుత్వం ఏడాదికి మిట్టల్ స్టీల్‌కి సుమారు రూ.2400 కోట్లు రాష్ట్ర ఖజానా నుండి ఎదురు చెల్లించాల్సి వస్తుంది. అలాగే విశాఖ తర్లువాడ, రాంబిల్లి గూగుల్ డేటా సెంటర్లకు అయితే సుమారు 1650 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూపాయి చొప్పున ప్రభుత్వం సరఫరా చేయాలి. దీనివల్ల రాష్ట్ర ఖజానా నుండి గూగుల్ సంస్థకి ప్రతి ఏడాది సుమారు రూ.5 వేల కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుంది. ఒప్పందం ప్రకారం ఈ రాయితీ అమలులో ఉన్న 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.75 వేల కోట్లు గూగుల్‌కి చెల్లించాల్సి వస్తుంది. గడిచిన రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పెట్టుబడుల ఒప్పందాలన్నీ ఇలాంటివే. అలాగే మినరల్, మైనింగ్‌ను విచ్చలవిడిగా కొల్లగొడుతున్నారు. ప్రతి ఏడాది వేల కోట్లు ప్రభుత్వం నష్టపోతున్నది.

కేంద్ర బిజెపి కూటమిలో తెలుగుదేశం, జనసేన భాగస్వామ్యం ఉన్నా గడిచిన రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి అదనపు నిధులు రాలేదు. కేంద్ర పన్నుల నుండి రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన వాటా ఇవ్వటంలేదు. 2024-25లో రూ.40587 కోట్లు, 2025-26లో రూ.36869 కోట్లు మాత్రమే వచ్చాయి. కేంద్ర పన్నుల్లో 41 శాతం వాటా ఇవ్వాలి. నికరంగా 30 శాతానికి మించి రాష్ట్రానికి బదిలీ చేయడంలేదు. రెవెన్యూ లోటు గ్రాంట్లు ఎగ్గొట్టింది. కేంద్ర ప్రాయోజిత పథకాల గ్రాంట్లు చూస్తే ఏడాదికి రూ.20 వేల కోట్లు దాటలేదు. పైగా గత పదేళ్లలో ఈ నిధులు భారీగా కేంద్రం రాష్ట్రానికి కుదిస్తూ వస్తున్నది. ఇచ్చే వాటికి అనేక షరతులు విధించడంతో పాటు రాష్ట్ర వాటాను ఏకపక్షంగా పెంచేస్తున్నది. ఇటీవల గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర నిధుల వాటాను 10 శాతం నుండి 40 శాతానికి పెంచేసింది. గ్రాంట్ల షరతుల వల్ల రెండేళ్లలో రాష్ట్రం రూ.10 వేల కోట్లకు పైగా నిధులు కోల్పోయింది.

## పిల్లలే సంపద: చంద్రబాబు



**నరసన్నపేట, పతాకం న్యూస్:** స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈరోజు నుంచే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ఉంటుందని వెల్లడించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో నెలరోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ఉంటుందన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగంగా ప్రతిరోజు క్లీన్‌డ్రైవ్‌లు చేయాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి, అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి, తద్వారా సమాజం మారుతుంది. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుంది. తలసరి ఆదాయం పెంచాలనేది నా ప్రధాన లక్ష్యమన్నారు. 'రాష్ట్రం మొత్తం పరిశుభ్రంగా ఉండాలి. స్వచ్ఛాంధ్రతో ప్రారంభిస్తున్నాం, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాం. నేను ఎక్కడ ఉన్నా, నా మదిలో ఉండేది పేదల సేవలో కార్యక్రమం ఉంటుంది. పింఛన్లు నేరుగా ఇచ్చిన ఆనందం నా జీవితంలో మరచిపోలేనిది. అర్హులైన వారికి గౌరవంగా అందుతుందా? లేద అని పరిశీలిస్తుంటా. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తనే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను మనం నిషేధించాలి. కుప్పం మండలానికి మూడో బహుమతి రావడానికి చాలా కృషి చేశారు. నా ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితాలు రావడం సంతోషంగా ఉంది" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. ప్రతిఒక్క ఆఫీస్‌పై సోలార్ ప్లేట్స్ పెట్టుకోవాలి. పేదలకు సేవ చేయాలనే ఆశయం ఉన్నవారిని ప్రోత్సహించాలి. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. రాష్ట్రంలో 31.33శాతం అటవీ సంపద ఉందని, తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నామని, భగవంతుడు కరుణిస్తే తల్లికి వందనం మొత్తాన్ని పెంచుతామన్నారు. గతంలో గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశామని.. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారని.. ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టామని... భూతగాదాలు లేకుండా చేసే బాధ్యత, కూటమి ప్రభుత్వానిది" అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మంచి పేరు వచ్చిందంటే అధికారుల వల్లే వస్తుంది. అనునిత్యం నాతో ఉండేది టీడీపీ కుటుంబసభ్యులే. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ కోసం చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ ఉంటే, పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే, పుట్టిన వెంటనే రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు, వాళ్లే సంపద అని గుర్తించాలి" అని సీఎం చంద్రబాబు తెలియజేశారు. 23 నెలల్లో రాష్ట్రానికి 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం, పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నారు. ఎంత చేసినా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కాలేకపోతుంది, ఉత్తరాంధ్రకు అనేక ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

## 'బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు' తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ సూర్యకాంత్



**నరసన్నపేట, పతాకం న్యూస్:** నిరుద్యోగులు బొద్దింకల్లా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారని తాను చేసిన వ్యాఖ్యలపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. మీడియాలోని ఒక వర్గం తన మౌఖిక వ్యాఖ్యలను వక్రీకరించి, దేశ యువతపై విమర్శలుగా తప్పుగా చిత్రీకరించిందని అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో లాయర్ వంటి వృత్తులలోకి ప్రవేశించిన వారినుద్దేశించి తాను ఆ వ్యాఖ్యలు చేశానని చెప్పారు. దేశ యువత పట్ల తాను ఎంతగానో గర్వపడుతున్నానని వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యల వివాదస్పదం కావడంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. " ఒక కేసు విచారణ సందర్భంగా నేను చేసిన మౌఖిక వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరు చదివి నేను బాధపడ్డాను. నకిలీ, బోగస్ డిగ్రీలతో లాయర్ వంటి వృత్తిలలోకి ప్రవేశించిన వారిని నేను ప్రత్యేకంగా విమర్శించాను. అలాంటి వ్యక్తులే మీడియా, సోషల్ మీడియా, ఇతర ఉన్నత వృత్తులలోకి కూడా చొరబడ్డారన్నాను. అలాంటివారిని పరాన్నజీవులతో పోల్చాను. నేను మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారం. దేశ యువత పట్ల నేను గర్వపడుతున్నాను. వారిని అభివృద్ధి చెందిన దేశానికి మూలస్తంభాలుగా భావిస్తున్నాను. దేశంలోని యువత నాకు స్ఫూర్తినిస్తుంది. భారత యువతకు నా పట్ల గొప్ప గౌరవం, మర్యాద ఉన్నాయని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. " అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

## డప్పు కళాకారుల ప్రదర్శన.. సరికొత్త చరిత్రకు నాంది: మాధవ్

**విజయవాడ, పతాకం న్యూస్:** దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు పేరుతో బీజేపీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మే 17 సాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని.. ఆ తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభమవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** నిద్రమత్తు.. రెండు నిండు ప్రాణాలను బలిగొంది. వేకువ జాము వేళ.. ఓ వ్యాన్.. డివైడర్‌ను, ఆపై లారీని ఢీ కొంది. నందిగాం మండలం కొండతెంబూరు వద్ద జరిగిన ఈ ఘటనలో ఇద్దరు ఒడిశా వాసులు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశాకు చెందిన బొలేరో వ్యాన్ శ్రీకాకుళం నుంచి కూరగాయలతో ఇచ్ఛాపురం వైపు వెళ్తూ.. నందిగాం మండలం కొండతెంబూరు సమీప జాతీయరహదారిపై డివైడర్‌ను ఢీకొంది. తర్వాత పలాస నుంచి టెక్కలి వైపు వస్తున్న లారీని బలంగా ఢీకొనగా వ్యాన్‌డ్రైవర్ ఆర్తానాయక్(20) క్యాబిన్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్ పక్క సీట్లో ఉన్న నిరంజన్ దొళాయి(67) తీవ్ర గాయాలకు గురయ్యాడు. లారీ పక్కకు ఒరిగిపోగా.. వ్యాన్‌నుజ్జునుజ్జయిపోయింది. స్థానికుల సమాచారం పోలీసులు, హైవే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడు నిరంజన్ దొళాయిని టెక్కలిలోని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వ్యాన్‌ను పక్కకు తొలగించారు. కాగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. నిరంజన్ దొళాయి కూడా మృతి చెందాడు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని, మృతులిద్దరూ ఒడిశా వాసులుగా పోలీసులు గుర్తించారు. ఆర్తానాయక్‌ది గంజాం జిల్లా కరాచూలీ గ్రామం కాగా, నిరంజన్ దొళాయిది కొరాపుట్. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. టెక్కలి జిల్లా కేంద్రాసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు నందిగాం ఎస్ఐ షేక్‌మహ్మద్ ఆలీ తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

## దాహం కేకలు!

పరిస్థితి మరీ దారుణం. వాటికి చిన్నపాటి మరమ్మతులు వచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో అనేక గ్రామాల్లో తాగునీటి పథకాలున్నా వాటి నిర్వహణపై పాలకులు శ్రద్ధచూపని కారణంగా నిరుపయోగంగా మారుతున్నాయి. అలాగే ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో సైతం సగానికి పైగా వినతులు తాగునీటి సమస్యలే కావడం విశేషం. గిరిజన పల్లెలకు పక్కాగా రక్షిత నీటిని అందించని కారణంగా అధిక సంఖ్యలోని గిరిజన పల్లెల్లో ఊటగెడ్డలే ప్రధాన తాగునీటి వనరులుగా ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల బాధ్యతా రాహిత్యం, పంచాయతీల్లో పాలన పడకేయడం వంటి కారణాలతో గిరిజనులకు గుక్కెడు నీరు దొరకని దుస్థితి కొనసాగుతున్నది. ఉదాహరణకు అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ గాదిలోవ, అరకులోయ మండలం బస్కిపంచాయతీ మొర్రిగుడ ప్రాంతాల్లోని జనం ఊటగెడ్డలపైనే ఆధారపడుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీలో మత్స్యగెడ్డను ఆనుకుని ఉన్న ముంచంగిపుట్టు, పెదబయలు, డుంబ్రిగుడ, జి.మాడుగుల మండలాల్లోని గిరిజన పల్లెల్లో స్థితి మరీ దారుణం. మత్స్యగెడ్డ తీరంలోని చెలమలు చేసుకుని నీటిని పట్టుకుంటున్నారు. ఇతర మండలాల్లో పంట పొలాలకు సమీపంలోని ఊటగెడ్డలను ఆశ్రయిస్తున్నారు. పెదబయలు మండలం బొడ్డగొంది, లింగేటి, పన్నెడ, గుల్లెలు, హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ పంతెలచింత, ముంచంగిపుట్టు మండలం చీపురుగొంది, దొరగూడ, డెంగాగుడ, కర్లాపొదర్ గ్రామాల్లోని గిరిజనులు దూర ప్రాంతంలోని ఊటగెడ్డలకు నుంచే నీటిని మోసుకువస్తున్నారు. ఇలా ఏజెన్సీలో వందల సంఖ్యలో గిరి పల్లెల్లో దాహం కేకలు వేస్తున్నా పాలకులకు అవేవీ వినిపించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి గిరిజన పల్లెల్లోని తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపి గిరిజనుల గొంతులు తడపాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీ మహానాడు: కొల్లు

నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## ప్రత్యేక ఫోకస్: గొట్టిపాటి

సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6 లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్యఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రధాని దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు పెడితే.. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముందుకువెళ్తున్నారని మంత్రి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యామ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగానే తమ ప్రొటోకాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో సీఎం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలిగిన స్థాయికి వచ్చామన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సలహాలు, సూచనల మేరకు క్లీన్ ఎనర్జీ ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోంది: మోడీ



రతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ మీతోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు మీతో ఉన్నాయి.

## విశాఖ వాహనదారులపై పెట్రో భారం

### రోజుకు రూ.35 లక్షల భారం.. నెలకు రూ.10.5 కోట్లు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కేంద్ర నిర్ణయంతో విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.111.63కు, డీజిల్ రూ.99.36కు చేరింది. లీటరు పెట్రోల్‌పై రూ.3.28 పైసలు, డీజిల్‌పై రూ.3.14 పైసలు పెరిగింది. నగరంలో పెట్రోల్ రూ.108.35, డీజిల్ రూ.96.22కు విక్రయించారు. నగరం, పరిసరాల్లో 121 పెట్రోల్/డీజిల్ బంకులు ఉన్నాయి. సగటున హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ బంకుల్లో ప్రతిరోజు 385 కిలోలీటర్ల పెట్రోల్, 710 కిలోలీటర్ల డీజిల్ విక్రయాలు జరుగుతాయి. పెరిగిన ధరల మేరకు పెట్రోల్ వినియోగదారులపై రోజుకు రూ. 12.62 లక్షలు, డీజిల్ వినియోగదారులపై రూ 22.29 లక్షలు...మొత్తం రూ.34.91 లక్షల భారం వాహనదారులపై భారం పడుతుంది. నెలకు రూ.10.5 కోట్లు.

## ఆర్టీసీకి డీజిల్ దెబ్బ..ఏడాదికి రూ.5.04 కోట్లు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఇంధన సంక్షోభం ఆర్టీసీపై కూడా ప్రభావం చూపనున్నది. సంస్థకు డీజిల్ సరఫరా చేస్తున్న చమురు సంస్థలు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు లీటరు డీజిల్‌పై రూ.3.14 పెంచేశాయి. ఈ ధరలు గురువారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి. 90 రూపాయలున్న డీజిల్ ధర తరువాత రూ.93.14కు పెరిగింది. విశాఖ రీజియన్‌లో 710 బస్సులు తిరిగేందుకు రోజుకు 44,000 లీటర్ల డీజిల్ అవసరం అవుతుంది. అంటే పెంపు వల్ల రోజుకు అదనంగా రూ.1,38,160 భారం పడుతుంది. ఏడాదికి రూ.5.04 కోట్లు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డీజిల్ ధర పెంపు వల్ల మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొనాల్సి వస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## స్వచ్ఛమైన పెనుకొండ కోసం ప్రజల సహకారం అవసరం: మంత్రి సవిత



**శ్రీ సత్యసాయి జిల్లా, పతాకం న్యూస్:** ఇంధన పొదుపులో భాగంగా మంత్రి సవిత.. తన ఇంటి నుంచి నడుచుకుంటూ వెళ్లి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పెనుకొండ పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వీధిని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం సవిత మాట్లాడుతూ.. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని ప్రజలకు మంత్రి సూచించారు. షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన పెనుకొండ కోసం ప్రజల సహకారం అవసరమని మంత్రి తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని సూచించారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రతో గ్రామాలు, పట్టణాలు మరింత అందంగా మారుతాయని మంత్రి సవిత పేర్కొన్నారు.

## కేజీహెచ్‌లో మరో 2 ఓపీ కౌంటర్లు ఏర్పాటు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కేజీహెచ్‌లో మరో రెండు ఓపీ (అవుట్ పేషెంట్) కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఎనిమిది ఓపీ కౌంటర్లు ఉన్నాయి. అయితే, రోగుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఓపీ చీటీ తీసుకోవడానికి కనీసం గంటకుపైగా క్యూలో నిరీక్షించాల్సి వస్తోంది. రోగుల ఇబ్బందులను గుర్తించిన ఎంపీ శ్రీభరత్ మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని నాలుగు రోజుల కిందట ఆస్పత్రిని సందర్శించినప్పుడు అధికారులకు సూచించారు. ఎంపీ సూచనతో ఆస్పత్రి అధికారులు అదనంగా మరో రెండు కౌంటర్లు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు సమకూర్చారు. ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయించారు. రెండు రోజుల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఓపీ కౌంటర్లలో సేవలు ప్రారంభిస్తామని ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ తెలిపారు. గతంలో రోజుకు 1,500 నుంచి 1,800 మంది వరకు ఓపీ సేవలు పొందేవారు. అయితే, గడిచిన కొద్ది నెలలుగా ఈ సంఖ్య భారీగా పెరిగింది. ప్రతిరోజూ రెండు వేల మందికిపైగా ఓపీ సేవల కోసం వస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో 57,949 మంది, ఫిబ్రవరిలో 67,738 మంది, మార్చిలో 69,983 మంది, ఏప్రిల్‌లో 69,010 మంది ఓపీ సేవలు పొందారు. గతంలో నెలవారీ రోగుల సంఖ్య 40 వేలకు మించేది కాదు. కానీ, కొద్ది నెలలుగా రోగుల సంఖ్య భారీగా పెరగడంతో ఉదయం 8 మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ చీటీ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్లు పెంచాలని నిర్ణయించినట్టు ఆస్పత్రి అధికారులు వెల్లడించారు.

## పారిశ్రామిక వాడల జాబితాలో మునగపాకకు చోటు




**మునగపాక, పతాకం న్యూస్:** కేవలం వ్యవసాయ ఆధారిత మండలంగా ఉన్న మునగపాకకు పారిశ్రామికవాడల జాబితాలో చోటు లభించడం శుభపరిణామమని కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మండలంలోని టి.సిరసపల్లి గ్రామంలో 160 ఎకరాల్లో రూ.489 కోట్లతో ఏర్పాటుకానున్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ యూనిట్‌కు శుక్రవారం ఆమె భూమిపూజ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతుల త్యాగంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా దేశ రక్షణకు సంబంధించి స్వదేశీ క్షిపణుల తయారీకి మంచి గుర్తింపు వస్తుందన్నారు. స్థానికులకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలని బీడీఎల్ ప్రతినిధులకు సూచించారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ దేశ రక్షణలో మారుమూల గ్రామం అయిన టి.సిరసపల్లి భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్ఏఓబీ గోడ పూర్తి చేశామని చెప్పారు. నియోజకవర్గంలో నేవీ, డీఆర్‌డీవో, బార్క్ వంటి సంస్థలు ఉన్నాయని, ఇప్పుడు బీడీఎల్ కూడా రావడం గర్వకారణమన్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేశానికి రక్షణ రంగం ఎంత ముఖ్యమో, త్యాగాలకు సిద్ధపడి భూములిచ్చిన రైతుల సేవలను కూడా గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల కలయికతో రాష్ట్రంతో పాటు దేశం ఎంతో పురోభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ,, బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, జేసీ శౌర్యమాన్ పటేల్, ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త రాజేశ్వరి, కెప్టెన్ విజేంద్రసింగ్ నానియా, సీజీఎం మనోజ్‌కుమార్, రిటైర్డ్ కమాండర్లు సుజయ్‌కపూర్, గిరీష్ పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాల్లో చోరీలు.. ముగ్గురి అరెస్ట్

**అనకాపల్లి, పతాకం న్యూస్:** వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డ ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అనకాపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.60 లక్షల విలువచేసే 450 గ్రాముల బంగారు, 250 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం నిర్వహించి పట్టుబడ్డ దొంగల వివరాలను తెలియజేశారు.మునగపాక మండలం వెంకటాపురంలో ఈనెల 2వ తేదీన ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ సంఘటనలో కె.కోటిపాడు మండలానికి చెందిన రొంగలి ప్రకాష్, సిరికి విజయ్ కుమార్, అక్కయ్యపాలెంకు చెందిన వినయ్ కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఎలమంచిలి, రాంబిల్లి అనకాపల్లి, ఎస్.కోట సబ్బవరం ప్రాంతాల్లోని ఇళ్లల్లో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

## పౌర సరఫరాల శాఖ దాడులు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నగరంలో రేషన్ డీలర్లు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. రెండు, మూడు బృందాలుగా ఏర్పడి పలు డిపోలను తనిఖీ చేశారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాలతో డిపోలో గల స్టాకును పోల్చి చూశారు. కలెక్టరేట్ సమీపాన రెల్లివీధిలో గల డిపో (నంబర్ 260)లో 4,200 కిలోల బియ్యం, 176 పంచదార ప్యాకెట్లు తక్కువగా ఉన్నట్టు గుర్తించారు. కరోనా సమయంలో అప్పటి అధికారులు ఈ డిపో నిర్వహణ బాధ్యతలను తాత్కాలికంగా రెల్లి వీధి ప్రాంతానికి చెందిన డ్వాక్రా సంఘానికి అప్పగించారు. సంఘం తరపున వారి కుటుంబ సభ్యులే ఈ డిపోను నిర్వహిస్తున్నారు. స్టాకు వివరాలు తక్కువగా ఉండడంతో డిపోపై కేసు నమోదుచేశారు. తాత్కాలికంగా ఆ డిపోను రెల్లి వీధి, ఏవీఎన్ కళాశాల పరిసరాల్లో ఉన్న డిపోలకు కాకుండా దూరంగా ఉన్న కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల డిపో (నంబరు 245) డీలర్‌కు అప్పగించారు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే అప్పుఘర్ ప్రాంతంలో గల మరో డిపో (నంబరు 191)లో 2,875 కిలోల బియ్యం, 200 గోధుమపిండి ప్యాకెట్లు, 160 పంచదార ప్యాకెట్లు తక్కువగా ఉన్నట్టు గుర్తించి కేసు నమోదుచేశారు. నిబంధనల మేరకు డిపోలు నిర్వహించకుండా సరుకులు పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కరరావు హెచ్చరించారు. నగరంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా ముమ్మరం చేయాలని పౌరసరఫరాల శాఖ యోచిస్తోంది. అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీసులు, విజిలెన్స్ సహాయంతో బృందాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.

## పీజీఆర్ఎస్‌పై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు



**పాడేరు, పతాకం న్యూస్:** పీజీఆర్ఎస్ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి హెచ్చరించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (మీకోసం)లో ఆమెఅధికారులను ఉద్దేశించి మాట్లాడారు. పీజీఆర్ఎస్‌లో అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని, కార్యక్రమం ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు. అర్జీలను పక్కాగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ఈ క్రమంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని, గ్రామ స్థాయి సమస్యలపై ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా అక్కడే అధికారులు పరిష్కరించాలన్నారు. పైస్థాయి నుంచి వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. అలాగే పీజీఆర్ఎస్ సేవలపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తున్నదని, దానిపై అధికారులు బాధ్యతగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ టి.నిషాంతి, జేసీ టి.శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ, డీఆర్వో లోకేశ్వరరావు గిరిజనుల నుంచి 93 వినతులను స్వీకరించారు. మీకోసం కార్యక్రమంలో సమర్పించిన అర్జీలపై తాజా స్థితిగతులను తెలుసుకునే ందుకు 1100 నంబర్ కాల్ సెంటర్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ టి.నిషాంతి సూచించారు. అర్జీదారులు కాల్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, డ్వామా పీడీ విద్యాసాగరరావు, డీఈవో రామకృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిమిళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు, హౌసింగ్ పీడీ బి.బాబు, డీపీవో చంద్రశేఖర్, డీఎల్‌పీవో పీఎస్.కుమార్, పీఆర్ ఈఈ టి.కొండయ్యపడాల్ , ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వీబీ.నాగేశ్వరరావు, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీబాయి, సీపీవో ప్రసాద్, ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ పీజీఆర్ఎస్ డీటీ వి.ధర్మరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో భద్రతకు అధిక ప్రాధాన్యం



**పరవాడ, పతాకం న్యూస్:** ఫార్మా పరిశ్రమల్లో భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకర్‌రెడ్డి సూచించారు. రసాయన ప్రమాదాల నియంత్రణ, భద్రతా ప్రమాణాల ప్రాముఖ్యత అనే అంశంపై ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, కార్మికులతో ఎంఏఎస్ఆర్ఎం కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భద్రతపై ఎప్పటికప్పుడు కార్మికులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరికీ ప్రాణ నష్టం కలగకుండా అప్రమత్తం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎస్.శంకర్‌నాయక్ పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు. టోరెంటో ఫార్మా, మహీ డ్రగ్స్, ర్యాక్ ఫార్మా, సినర్జిన్ ఫార్మా యాజమాన్యాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పీసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీవీ ముకుందరావు, జిల్లా రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఆర్.వెంకటరమణ, జేఎన్‌పీసీ మాన్యుఫ్యాక్చర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సూర్యప్రకాశరావు, ఎంఏఎస్ఆర్ఎం కార్యదర్శి జెట్టి సుబ్బారావు, లారస్ ల్యాబ్స్ ప్రతినిధి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు చెక్.. ఏపీలో 90 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన డీజీపీ



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ నడుం బిగించింది. 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో కొత్త విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. సైబర్ ఆర్థిక మోసాలకు గురైన బాధితులు వీలైనంత త్వరగా తమ డబ్బును తిరిగి పొందేలా చర్యలు చేపట్టడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం. ఈ మేరకు మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ఎస్పీలు, కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సైబర్ మోసాల్లో డబ్బు పోగొట్టుకున్న బాధితులకు తొలి 30 నిమిషాలు అత్యంత కీలకమని, అందుకే 'గోల్డెన్ అవర్' విధానంపై దృష్టి సారించినట్లు డీజీపీ తెలిపారు. డీజీపీ మాట్లాడుతూ.. "1930 హెల్ప్ లైన్‌కు సైబర్ నేరాల బాధితులు ఫిర్యాదు చేశాక తొలి 30 నిమిషాలు అత్యంత కీలకం. ఈలోగా పోలీసులు స్పందిస్తే బాధితులు పోగొట్టుకున్న సొత్తు తిరిగి రాబట్టడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. అందుకే బ్యాంకుల్లో 30 నిమిషాల పాటు లియన్ మార్కింగ్ (నేరగాళ్ల ఖాతాల్లోకి సొమ్ము జమకాకుండా నిలుపుదల) తప్పనిసరి చేస్తున్నాం," అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా ఆరు సూత్రాల వ్యూహాన్ని అమలు చేయనున్నారు. 24/7 సైబర్ వార్ రూమ్ ఏర్పాటు, ఏఐ ఆధారిత పర్యవేక్షణ, తొలి దశలో 500 మంది అధికారులకు శిక్షణ వంటివి ఇందులో ఉన్నాయి. రాష్ట్రంలో 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఇప్పటివరకు 9.29 లక్షల ఫిర్యాదులు రాగా, బాధితులు రూ.652 కోట్లు కోల్పోయినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త చర్యలతో సైబర్ నేరగాళ్ల ఆటకట్టించి, ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ముందుకు సాగుతోంది.

## 'రిమ్స్‌లో మెరుగ్గా ఫిజియోథెరపీ సేవలు'



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** రోగులకు మరింత మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ వైద్య కళా శాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పలనాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లుకలాపు ప్రసన్న కుమార్ కోరారు. ఫిజియోథెరపీ విభాగంలో కొత్త పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. ఫిజియోథెరపిస్టులందరూ సమన్వయంతో పని చేయాల న్నారు. సుమారు రూ.6 లక్షల ఆసుపత్రి అభివృద్ధి నిధు లతో 16 రకాల పరికరాలను అందు బాటులోకి తీసుకు వచ్చా మన్నారు. వీటిని వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో రిమ్స్ జేడీ, ఆర్థో వైద్యులు పార్థసారథి, ఏవో ప్రదీప్, ఫిజి యోథెరపీ వైద్యులు రవి, బాబ్జీ, సిబ్బంది విష్ణుప్రియ, ప్రశాంతి, కోరాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: మోడీకి కవిత లేఖ



**హైదరాబాద్, పతాకం న్యూస్:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. "కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# కాకినాడ ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి



**కంచిలి, పతాకం న్యూస్:** కాకినాడ రూరల్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## డ్రాగన్ ఫ్రూట్ సాగుపై రైతుల ఆసక్తి



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** డ్రాగన్ ఫ్రూట్ ఉద్యాన పంట లాభసాటిగా ఉండడంతో రైతులు సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 12 మంది రైతులు 25 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంట వేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటే సంవత్సరానికి ఎకరానికి 15 నుంచి 20 టన్నుల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. కొత్తగా డ్రాగన్ ఫ్రూట్ పంట వేయడానికి ఎకరానికి రూ.6 లక్షలు పెట్టుబడి అవుతుంది. ప్రభుత్వం తొలి ఏడాది రూ.64,800లు, రెండో ఏడాది రూ.43,200 చొప్పున రాయితీ ఇస్తుంది. ఒకసారి పంట వేసిన మొక్కలకు సంరక్షణ తప్ప ఆ తరువాత 25 సంవత్సరాల పాటు పెట్టుబడి ఉండదు. ఎప్పటికప్పుడు ఉద్యాన అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని సాగు చేసుకోవాలి. . ఎకరా విస్తీర్ణంలో డ్రాగన్ ఫ్రూట్ పంట వేయడానికి ముందుగా 500 సిమెంట్ కాంక్రీట్ స్తంభాలు పాతుకోవాలి. ఆ స్తంభాలన్నింటిని కలుపుకొని జియా వైరు కట్టాలి. ఎకరానికి 2,000 డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు(కట్టింగ్స్) నాటుకోవాలి. మొక్కలకు నీటి సదుపాయం కోసం డ్రిప్ అమర్చుకోవాల్సి ఉంది. సాగుకి సిద్ధం చేసుకునే సరికి రైతుకి ఎకరానికి రూ.6 లక్షలు ఖర్చు అవుతుంది. ప్రతీ ఏటా మే నుంచి అక్టోబరు వరకు డ్రాగన్ ఫ్రూట్స్ పంట దిగుబడికి వస్తుంది. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే ప్రతీ ఎకరానికి 15 నుంచి 20 టన్నులు దిగుబడి వస్తుంది. వ్యాపారులు వ్యవసాయ క్షేత్రం వద్దకు వచ్చి కిలో రూ.90 నుంచి రూ.100 లకు కొనుగోలు చేస్తుంటారు. అన్ని ఖర్చులు పోను సంవత్సరానికి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు లాభాలు ఆర్జించవచ్చునని రైతు అంటున్నారు. ఎస్.రాయవరం మండలం రాజా వెంకటనగరానికి చెందిన దాట్ల సత్యనారాయణరాజు తన ఇద్దరు కుమారులు భరత్ కుమార్, ఫణీంద్రదత్తతో కలిసి డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నారు. నక్కపల్లి మండలం టీహెచ్ఎల్ లక్ష్మీపురంలో 3 ఎకరాలు, ఎస్.రాయవరం మండలం గుడివాడ, గొలుగొండ మండలం వడపర్తిలో ఒక ఎకరం చొప్పున డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నారు. ఆయన చిన్నకుమారుడు ఫణీంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి వ్యసాయం చేస్తున్నారు. పెద్ద కుమారుడు భరత్ కుమార్ డిగ్రీ చదువుకొని వడపర్తిలో వ్యవసాయం చూసుకుంటున్నారు. రాష్ట్రంలో సరాసరి ఎకరానికి 10 నుంచి 12 టన్నుల దిగుబడి ఉంటే... ఆయన అత్యధికంగా తొలి ఏడాది ఎకరాకి 15 టన్నులు దిగుబడి సాధించారు. రెండో సంవత్సరం నుంచి 25 టన్నుల దిగుబడి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



**ఆమదాలవలస, పతాకం న్యూస్:** మండలంలోని గాజులకొల్లివలస గ్రామానికి చెందిన వెలమరెడ్డి రాకేష్ (25) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సనపల బాలరాజు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు. తండ్రి లేని రాకేష్ తల్లి మంగమ్మతో గాజులకొల్లివలసలో నివాసం ఉంటున్నాడు. రాకేష్‌తో ఇంటిలో గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన రాకేష్ ఇంటిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొన్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సమీపంలో ఉన్న జొన్నవలస కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే రాకేష్ మృతి చెందినట్లు నిర్ధారించారు. రాకేష్ మేనమామ కంచర్ల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుప త్రికి తరలించారు.ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా గాజులకొల్లివలస గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు వెలమల రెడ్డి రాకేష్ అలియాస్ రాకేష్ మృతిచెందడంపై క్రీడాకారులు సంతాపం తెలిపారు.

## బోరుబావిలో పడ్డ మనవడిని రక్షించి.. తాత మృతి

**మిర్యాలగూడ, పతాకం న్యూస్:** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బోరుబావిలో పడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బాలుడి తాత వెంకన్న అక్కడకు చేరుకుని చిన్నారిని రక్షించేందుకు బోరుబావిలోకి దిగాడు. ఈ క్రమంలో బోరుబావిలో వెంకన్న తలకిందులుగా ఇరుక్కుపోయాడు. దీంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పోలీసు బృందం ఎంతో శ్రమించి తాత, మనవడిని బయటకు తీశారు. వెంటనే ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే బోరుబావిలో తలకిందులుగా ఇరుక్కోవడంతో ఊపిరాడక వెంకన్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బోరుబావులను సరిగా మూయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఇళ్ల స్థలాలు ఇప్పించండి



**కంచిలి, పతాకం న్యూస్:** మూడు దశా బ్దాల కిందట అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇళ్లు కట్టు కునేందుకు స్థలాలను కేటాయించిందని, అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇళ్ల నిర్మాణం చేపట్ట లేకపోయామని పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు మాకు కేటాయించిన స్థలాలకు అధికారులు తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి వేరొక వ్యక్తికి చెందిన జిరాయితీగా చూపించి అన్యాయం చేశా రని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు సదరు ప్రదేశం వద్ద లబ్ధిదారులు కేసరిపడ గ్రామానికి చెందిన మాలి మోహిని మహాపాత్రో, పిలక గంగమ్మ, సల్ల గంగమ్మ తదితరు లు విలేక రుల ఎదుట తమ గోడును విన్నవించు కున్నారు. సమస్యను కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ నియోజకవర్గానికి వచ్చినపుడు విన్నవించామని, వారు కలెక్టర్‌కు సిఫారసు చేసి న్యాయం చేయా లని ఆదేశించినప్పటికీ నేటికీ న్యాయం జరగ లేదన్నారు. నిరుపేదలమైన మాకు ఇచ్చిన స్థలాల ను ఇతరులకు కేటాయించడం ఏమి టని కన్నీళ్ల పర్యంత మయ్యారు. దీనిపై గ్రామానికి చెందిన మల్లార్పు దుదిష్టి, కడియం ప్రసాద్, కొరికాన కృష్ణమూర్తి, చంద్రమణి, గంగాధర్, గోపాల్, అజిత్, గోవింద తదితరులు మాట్లాడుతూ.. బాధితులకు ఏసీడీపీ పథకం కింద అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేసిన మాట వాస్తవమన్నారు. దానికి సంబంధించిన పట్టాలతో పాటు వైసీపీ ప్రభుత్వంలో ఒకొక్కరూ రూ.10 వేల వంతున చెల్లించి ఇళ్ల శాశ్వత ధ్రువీకరణ పత్రాలు సైతం పొందా రన్నారు. మండల స్థాయిలో అధికారుల తప్పుడు నివేదికలతో నిరుపేదలకు అన్యాయం జరిగిందని, ఉన్నతాధి కారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## పెట్రో ధరల పెంపుపై వినూత్న నిరసన



**ఎచ్చెర్ల, పతాకం న్యూస్:** పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు వ్యతిరేకంగా ఎచ్చె ర్లలో శుక్రవారం సీపీఎం నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. లారీకి తాడును కట్టి ముందుకు లాగారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యవర్గ సభ్యుడు పి.తేజేశ్వర రావు, మండల కన్వీనర్ ఎన్‌వీ రమణ మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెంపుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోధరల పెంపు మరింత భార మవుతుందన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ధరల పెంపు నిర్ణయం సరికాదన్నారు. తక్షణం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు డి. బంగార్రాజు, టి.రామారావు, జి.శ్రీనివాసరావు, ఎల్.రాము, ఎన్.రమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత 'ఎస్ఐఆర్'.. జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ

**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్‌నాలెడ్జ్‌మెంట్ కింద ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం ఒశీవతీం.వషఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## పోక్సో కేసు.. బండి భగీరథ్‌కు హైకోర్టులో చుక్కెదురు



**హైదరాబాద్, పతాకం న్యూస్:** కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టులో ఊరట లభించలేదు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం శుక్రవారం అర్ధరాత్రి వరకు సుదీర్ఘ విచారణ జరిపింది. ఈ దశలో ముందస్తు బెయిల్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని జస్టిస్ టి.మాధవీదేవి స్పష్టం చేశారు. అయితే, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే అంశంపై నిర్ణయాన్ని వచ్చే వారానికి వాయిదా వేశారు. రాత్రి 9 గంటల నుంచి దాదాపు 12 గంటల వరకు ఇరుపక్షాల వాదనలను న్యాయమూర్తి విన్నారు. బాధితురాలి వాంగ్మూలాన్ని పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. దర్యాప్తునకు సహకరిస్తామని, అప్పటివరకూ అరెస్ట్ వంటి చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా న్యాయమూర్తి అందుకు నిరాకరించారు. పిటిషనర్‌ను ఇరికించేందుకే కఠిన సెక్షన్లు చేర్చారని, ఇది ఇరుపక్షాల అంగీకారంతో ఉన్న సంబంధమని, అది బెడిసికొట్టడంతోనే ఈ కేసు పెట్టారని భగీరథ్ తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదించారు. అయితే, ప్రాసిక్యూషన్ వాదనలు దీనికి భిన్నంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ రికార్డుల ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లలోపే ఉందని, ఆమె వాంగ్మూలం తర్వాత మరింత కఠినమైన పోక్సో సెక్షన్లు చేర్చామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు తెలిపారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలి తరఫు న్యాయవాది పప్పు నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ కేసు విచారణ సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారంపై న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులపై నిర్ణయాన్ని వచ్చే వారానికి వాయిదా వేయడంతో ఈ కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది.

## నీట్ పేపర్ లీకేజ్.. కీలక సూత్రధారి అరెస్ట్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 పేపర్ లీకేజీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పి.వి. కులకర్ణిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు అరెస్ట్ చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం కులకర్ణిని అదుపులోకి తీసుకున్నట్లు సీబీఐ అధికార ప్రతినిధి ధృవీకరించారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)కి డొమైన్ నిపుణుడిగా పనిచేసిన కులకర్ణి, తన హోదాను దుర్వినియోగం చేశారని సీబీఐ వర్గాలు తెలిపాయి. పుణెలోని తన నివాసంలో ప్రత్యేక కోచింగ్ క్లాసులు నిర్వహించి, విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో డబ్బు తీసుకుని కెమిస్ట్రీ ప్రశ్నపత్రాన్ని వారికి ముందుగానే చెప్పేశారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థులను సమీకరించడంలో కులకర్ణికి సహకరించిన మనీషా అనే మహిళను సీబీఐ ఇప్పటికే అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 8కి చేరింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షను మే 12న ఎన్టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో భాగంగా సీబీఐ దేశవ్యాప్తంగా పలుచోట్ల సోదాలు నిర్వహించి, కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఇదిలా ఉండగా, రద్దయిన నీట్-యూజీ పరీక్షను జూన్ 21న తిరిగి నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రకటించింది. దీనికి సంబంధించిన అడ్మిట్ కార్డులను జూన్ 14న విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది.

## టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం



**పాతపట్నం, పతాకం న్యూస్:** కార్యకర్తలకు ఎల్లవేళలా టీడీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎల్ఎన్‌పేట మండలం ఆర్ఎండ్ఆర్ శ్యామలాపురంలోని 195 కుటుంబాలు, పాతపట్నం మండలం మాకివలస గ్రామంలోని 85 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో టీడీపీలో చేరాయి. శ్యామలాపురం గ్రామానికి గేదెల జగన్మోహనరావు, సుంకు రమేష్, మాజీ సర్పంచ్ రేగాన మోహనరావు, మాజీ వార్డు సభ్యుడు రాజాపు ధర్మారావు, విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మీనారా యణతో పాటు 120కుటుంబాలు, ఎల్ఎన్‌పేటకు చెందిన విద్యాకమిటీ చైర్మన్ కరగాన పోలయ్యతోపాటు 75కుటుంబాలు చేరాయి. పార్టీ విధానాలతో పాటు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నాయకత్వంపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్నట్టు వారు ప్రకటించారు. పాతపట్నం మండలం మాకివలస గ్రామానికి చెందిన గేదెల హైమావతి, గేదెల శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యురాలు గేదెల ఆరుద్రమ్మతో కలసి 85 కుటుంబాలు టీడీపిలో చేరాయి. బూత్ పరిశీలకులు పుచ్చ ఈశ్వరరావుతోపాటు మండల నాయకులు సారథ్యం వహించారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలను వేసి ఎమ్మెల్యే స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వివిధ వర్గాల వారి సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామనిఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తాగునీరు, మౌలిక సౌకర్యాలను కోరుతూ ఎక్కువ మంది వినతులు అందించారు. వివిధ రకాల పింఛన్లు, గృహాల కోసం మరికొంతమంది పింఛన్లు అందించారు. అనంతరం హిరమండలం మండలం పాత హిరమండలం గ్రామంలోని తోట జయంతి ఇటీవల హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆమె కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో వారి ఇంటికి వెళ్లి... కుటుంబీకులకు రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పి.బుచ్చిబాబు, మండల టీడీపీ అధ్యక్షులు దారుపు ఢిల్లేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గోళ్ల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నెత్తిన ఎరువు ధరల భారం..



**చోడవరం, పతాకం న్యూస్:** మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది అన్నదాతల పరిస్థితి. ఒక పక్క వ్యవసాయ పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయం అంటేనే భయపడిపోతున్న పరిస్థితుల్లో అన్నదాతలు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఎరువుల కంపెనీలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచేశాయి. మరింత భారం పడడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలన్నీ పెరిగిపోయాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కంపెనీలు పెంచిన ఎరువుల ధరలను చూసి వచ్చే ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల ఖర్చులను తలచుకుని రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఒక్క యూరియా బస్తా, డీఏపీ బస్తాల ధరలు మాత్రం నిలకడగా ఉండగా, మిగిలిన కాంప్లెక్స్ ఎరువుల బస్తాపై కంపెనీలు రూ.200 నుంచి రూ.300 వరకు ధరలను పెంచేశాయి. రైతులు ఎక్కువగా ఉపయోగించే పొటాష్ బస్తాపైనా రూ.125 పెరిగి సుమారుగా రూ.2 వేలకు చేరిపోవడడం గమనార్హం. ఇప్పటికే ఎరువులు, పురుగు మందుల ధరలు అందుబాటులో లేకపోవడంతో బెంబేలెత్తిపోతున్న రైతులకు తాజాగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు మరింత పెరిగిపోవడం తీవ్ర నిరాశను కలిగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అరకొర సరఫరా వల్ల గత ఏడాది మార్కెట్‌లో యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. యూరియా బస్తాకు నిర్దేశిత ధర కంటే రూ.200 నుంచి రూ.300 వరకు బ్లాక్ మార్కెట్లో అదనంగా చెల్లించి కొనుక్కోవలసిన పరిస్థితి తలెత్తింది. తాజాగా కాంప్లెక్స్ ఎరువుల ధరల పెంపు నేపథ్యంలో ధర పెరుగుదల ఇక్కడితో ఆగిపోతుందా?, లేదంటే యుద్ధం పేరుతో మరింత భారం మోపుతారా? అనే ఆందోళన అన్నదాతల్లో ఉంది. పెరిగిన ఎరువుల ధరలు కొత్త స్టాకుతో అమల్లోకి వస్తాయని ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నది.

కేంద్ర ప్రభుత్వం 2016 నుంచి యూరియా, డీఏపీ మినహా ఇతర కాంప్లెక్స్ ఎరువుల సబ్సిడీ భారం నుంచి తప్పుకోవడంతో ఎరువుల ధరల నిర్ణయం పూర్తిగా కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఎరువుల ధరల పెంపులో కంపెనీలదే ఇష్టారాజ్యంగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితుల ప్రభావం అన్న ప్రచారంతో ఎరువుల కంపెనీలు తమకు నచ్చినట్టుగా ఎరువుల ధరలు పెంచుకుంటూ పోతున్నాయి. యూరియా తప్ప ఇతర కాంప్లెక్స్ ఎరువులను రైతులు ఏటా పెరుగుతున్న ధరలకు కొనుగోలు చేయవలసి వస్తున్నది.


వాస్తవానికి ప్రస్తుతం పెరిగిన ఎరువుల ధరలు మార్కెట్‌లోకి కొత్తగా వచ్చే స్టాకుతో అమలు చేయాల్సి ఉంది. అయితే ఎరువుల డీలర్లు పాత స్టాకునే కొత్త ధరలకు అమ్మి రైతులకు టోకరా ఇచ్చే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాతలు ఎరువులు కొనేముందు అది పాత స్టాకా, లేక కొత్తదా అనేది ఎరువుల బస్తాపై ఉన్న ఎమ్మార్పీ ధరలను చూసి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు. కాగా ఇప్పటికే కొన్ని దుకాణాల్లో గ్రోమోర్ 28:28 రకం ఎరువు పాత ధర రూ.1,800 కాగా, కొత్త ధర రూ.1,900 అమ్ముతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎరువుల నిల్వలు, ధరలు కొత్తవా?, లేక పాతవా అనేది క్షుణ్ణంగా పరిశీలన చేయాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై ఉందని అంటున్నారు. కాగా ఈ పెరిగిన ధరలు కూడా కంపెనీల వారీగా ఇవే ధరల కంటే మరికొంత హెచ్చుగా కూడా ఉండే అవకాశం ఉంది.

# ఐదు రోజుల పాటు ఢిల్లీకి లారీ సరకు రవాణా బంద్



**అమరావతి, పతాకం న్యూస్:** ఈ నెల 18 నుంచి ఐదు రోజులు ఢిల్లీతోపాటు దేశ రాజధాని ప్రాంతానికి సరకు రవాణా నిలిపివేయాలని లారీ నిర్వాహకులకు ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఢిల్లీలో ట్రక్ చక్కా జామ్ (బంద్) పేరిట ఈ నెల 21 నుంచి మూడు రోజులు లారీ యజమానులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారికి మన రాష్ట్రం నుంచి లారీ యజమానులు మద్దతుగా నిలవాలని లారీ యజమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెప్పారు. పర్యావరణ పరిహార సెస్, ఢిల్లీకి వచ్చే యూరో 4 వాహనాలను నవంబర్ 1 నుంచి నిలిపివేయాలనే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ఈశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన డీజిల్ ఛార్జీలు రవాణా రంగంపై పెను భారం చూపుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే లారీ యజమానులకు పన్నుల రూపంలో ఏటా లక్షా 20 వేల రూపాయల పన్నులు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. తాజాగా పెరిగిన డీజిల్ ధరలు మరింత భారమవుతాయని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు తాజాగా ప్రతిపాదించిన వర్క్ ఫ్రం హోం విధానంతో మెట్రో నగరాల్లో బస్సు, క్యాబ్ నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతారని ఈశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. "న్యూ ఢిల్లీలో మే 21, 22, 23 తేదీల్లో స్థానికంగా ఉండే 62 సంఘాలతో ట్రక్ చక్కా జామ్ జరుగుతుంది. ఇందులో ప్రధానమైన డిమాండ్లు ఢిల్లీలోకి ప్రవేశించే లైట్ మోటార్ వెహికల్‌కి రూ.2000, హెవీ మోటార్ వెహికల్‌కి రూ.4000లను ఎంట్రీ టాక్స్ విధించారు. అలాగే నవంబర్ 1 నుంచి BS4 వాహనాలను రద్దు చేయడానికి ప్రణాళికలు వేశారు. పర్యావరణ పరిహార సెస్ పేరిట BS6 వాహనాలకు భారీగా పన్నులు విధిస్తున్నారు. ఇదీ చాలా అన్యాయం. BS4 వాహనాలను అనుమతించి, BS6 వాహనాలకు పన్నులు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అందులో భాగంగా ఈ నెల 18 నుంచి ఐదు రోజులపాటు ఏపీ నుంచి ఢిల్లీకు లారీలను నడవద్దని ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ద్వారా లారీ నిర్వాహుకులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే ఈరోజు నుంచి పెట్రోల్, డీజిల్ రేట్లను కేంద్ర ప్రభుత్వం పెంచింది, ఇది చాలా అన్యాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై మరోసారి ఆలోచించి పెంచిన రేట్లను తగ్గించాలని కోరుతున్నాం." ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు తెలియజేశారు.

# పేదల ఇళ్లు కూల్చివేత అప్రజాస్వామికం



**పశ్చిమ గోదావరి, పతాకం న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల కూల్చివేత అప్రజాస్వామికమన్నారు. బాధితుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. ఉండి మండలం ఉణుదుర్రు, సాగుపాడుల్లో పేదల ఇళ్లను అక్రమ కూల్చివేసిన నేపథ్యంలో సిపిఎం నేతలు ఆ గ్రామాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇళ్లు కోల్పోయిన పలువురు పేదలు మాట్లాడుతూ ఇంట్లోని సామగ్రిని బయటకు తీసుకునేలోపే గోడలను కూల్చివేశారని వాపోయారు. గూడు లేకుండాపోవడంతో తాము గత మూడు రోజుల నుంచి ఆరుబయట, చెట్టు నీడన ఉంటున్నామని నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా పేదలనుద్దేశించి, అనంతరం భీమవరంలో విలేకర్ల సమావేశంలో వి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో అరాచకం రాజ్యమేలుతోంద న్నారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ రఘురామ కృష్ణరాజు దుర్మార్గపు పాలన సాగిస్తున్నా రని వివరించారు. కాలువల పక్కనే ఉన్న పేదల ఇళ్లను కూల్చివేస్తూ పక్కనున్న భూస్వాములకు, ధనవంతులకు లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. భూస్వాములు కాలువలు పూడ్చివేస్తున్నా వారి జోలికి వెళ్లకుండా వారి భూములు విలువ పెంచడమే కర్తవ్యంగా రఘురామ కృష్ణరాజు ముందుకెళ్తున్నా రని వివరించారు. ఉండి నియోజకవర్గంలో బుల్డోజర్ రాక్షసపాలన సాగనివ్వబోమని, పేదల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, బాధితులకు ప్రత్యామ్నాయ నివాసం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుల కోసం సిపిఎం తరపున తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. భూస్వాముల స్వార్థం కోసం సుమారు 84 కుటుంబాలకు చెందిన 71 ఇళ్లను తెల్లవారుజామున బుల్డోజర్లతో కూల్చివేయడం దుర్మార్గమన్నారు. ఉండి నియోజకవర్గంలో ఇళ్ల తొలగింపు విషయం గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో కొంతకాలం ఆగిందన్నారు. ప్రస్తుతం పేదల ఇళ్లు, దేవాలయాలను తొలగించే పనిగా పెట్టుకొని విధ్వంసం చేస్తున్నారని వివరించారు. పేదలంతా సంఘటితంగా పోరాడాలని, సిపిఎం వారికి అండగా ఉంటుందని అన్నారు.

## ఇంధన సంక్షోభం వేళ.. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను తక్షణమే ఆపాలన్న విష్ణుకుమార్ రాజు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంధన సంక్షోభం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రస్తుత ఇంధన సంక్షోభం పరిష్కారమయ్యే వరకు భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేశారు. విమానాశ్రయం కంటే ప్రజల దైనందిన అవసరాలకు ఇంధనం అందుబాటులో ఉండటమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత కావాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే విశాఖపట్నం ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. డీజిల్ డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఇంధన వినియోగాన్ని ఆదా చేసేందుకు డీజిల్ బస్సుల స్థానంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా రవాణాను బలోపేతం చేయడం ద్వారానే ఇంధన సంక్షోభాన్ని అధిగమించవచ్చని విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం నుంచి కీలక నగరాలైన విజయవాడ, తిరుపతి, హైదరాబాద్, చెన్నైలకు కొత్తగా వందేభారత్ రైళ్లను వెంటనే ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రైలు సర్వీసులను పెంచడం వల్ల వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గి, ఇంధన భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

## త్వరలో అందుబాటులోకి ఆర్టీసీ టూరిజం

**తిరుపతి, పతాకం న్యూస్:** పర్యాటక అభివృద్ధి సంస్థ తరహాలో ఏపీ పీటీడీ టూరిజం త్వరలో అందుబాటులోకి రానుంది. రెండురోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ ద్వారా టూరిజం అమలు చేయాలని ప్రకటించారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణానికి భరోసా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు తిరుపతి జిల్లాతోపాటు పొరుగు జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలు, విశేష సందర్శక ప్రాంతాలు, కేంద్రాలను గుర్తించి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు.

## ఆన్‌లైన్ పరీక్షతో ఆందోళనలు పరిష్కారం కావు : ఫైమా




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఆన్ లైన్ పరీక్ష మార్పుతో పరీక్ష సమగ్రతపై ఉన్న ఆందోళనలు పరిష్కారం కావని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) పేర్కొంది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) నిర్మాణాత్మకంగా అసమర్థంగా మారిందని తెలిపింది. పరీక్షలో నిర్వహణలో ప్రైవేట్ సంస్థలు, కన్సల్టింగ్ సేవల ప్రమేయం ఉందంటూ, సిబిటి విధానాల్లో కూడా ప్రశ్నాపత్రాల లీకేజీ, అవకతవకల ఉదంతాలు నమోదయ్యాయని తెలిపింది. సిబిటికి వెళ్లే ముందు, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ జడ్జి, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని ఫైమా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ అథర్వషిండే పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడం, ఎన్ టిఎ ని పునర్నించడంపై దృష్టిపెట్టాలని అన్నారు. పదేపదే ప్రశలు లీకవడంతో పరీక్షలు నిర్వహిస్తున్న విధానంపై తీవ్ర సమస్యలను సూచిస్తుందని అన్నారు. ఎన్ టి ఎ అసమర్థంగా ఉందని, జూన్ 21 పరీక్షను నిర్వహించడానికి ముందే పర్యవేక్షణ కమిటీని నియమించాలని ఫైమా సుప్రీంకోర్టులో ఈ నెల 13న పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న అంశాలపై ఎటువంటి చర్యలు చేపట్టకుండా కేంద్రం ప్రకటన వెలువడిందని ఫైమా తరపు న్యాయవాది తన్వి దూబే పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించనంత వరకు, కేవలం ఆన్ లైన్ లో పరీక్ష నిర్వహించినంత మాత్రాన ప్రయోజనం ఉండదని అన్నారు. ఇప్పటికే అమలులో ఉన్న నీట్ –పిజి ఆన్ లైన్ పరీక్ష లో కూడా స్కోర్ ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపిస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఆమె ఉదహరించారు. కేవలం పరీక్షా విధానం మాత్రమే సమస్యల నుండి భద్రత కల్పించదనడానికి ఈ ఉదాహరణలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం



**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యా రంగంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ద్వితీయ సంవత్సరంలోనే ఉండే ప్రాక్టికల్స్ (ప్రయోగాత్మక పరీక్షలు), ఇకపై మొదటి సంవత్సరం నుంచే ప్రారంభం కానున్నాయి. కేవలం సైన్స్ గ్రూపులకే కాకుండా.. మ్యాథ్స్, హ్యూమానిటీస్ (ఆర్ట్స్) విద్యార్థులకు కూడా కొత్త అసెస్‌మెంట్ విధానాన్ని అమలు చేయనుంది. ఇకపై ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులలో ప్రాక్టికల్స్‌ను రెండు ఏళ్లూ నిర్వహిస్తారు. ఒక్కో సబ్జెక్టులో ఫస్టియర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులు ప్రాక్టికల్స్ కోసం కేటాయించారు. అంటే ప్రయోగాల ద్వారా మార్కులు సాధించే అవకాశం విద్యార్థులకు పెరుగుతుంది. మ్యాథ్స్ పరీక్షా విధానంలోనూ భారీ మార్పు వచ్చింది. థియరీ కంటే 'యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్'కు ప్రాధాన్యం ఇచ్చారు. గతంలో ఉన్న 75 మార్కులను 60 మార్కులకు ఫైనల్ పరీక్షలో తగ్గించారు. ఏడాదికి 15 మార్కుల చొప్పున ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించారు. దీనివల్ల విద్యార్థులు లెక్కలను మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. హ్యూమానిటీస్, భాషా విభాగాల్లో మార్కుల సరళిలో కూడా మార్పులు ఉంటాయి. ఫైనల్ పరీక్షలో 100 మార్కులకు బదులుగా 80 మార్కులకే నిర్వహిస్తారు. మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయిస్తారు. ఇంటర్ బోర్డువారు మాట్లాడుతూ .... ఫైనల్ పరీక్షల మార్కులు తగ్గించడం వల్ల విద్యార్థులపై ఉండే మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. బట్టీ పట్టే విధానం పోయి, ప్రయోగాలు చేయడం ద్వారా నేర్చుకునే విధానం అలవడుతుందని చెప్పారు. ఇంటర్నల్ మార్కులు ఉండటం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండే ఈ కొత్త నిబంధనలు అమలులోకి రానున్నట్లు ఇంటర్ బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి. విద్యార్థులు ఈ మార్పులను గమనించి తమ ప్రిపరేషన్‌ను మార్చుకోవాలని సూచించారు.

# ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారా..?

ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న నివేదికల ప్రకారం రోజురోజుకూ కాలేయ సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. నాన్ ఆల్కాహోలిక్ ఫ్యాటీ లివర్, ఆల్కహాల్ సంబంధిత కాలేయ సమస్యలే దీనికి ప్రధాన కారణం. కొన్నిసార్లు ఈ కాలేయ సమస్యలు మరణానికి కూడా దారి తీస్తాయి. కనుక ముందుగానే జాగ్రత్త తీసుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కటి జీవనశైలిని అవలంబించడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్యను నివారించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు ఏయే ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి లేదా పూర్తిగా నివారించాలి.. దీని గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు అలాగే ఈ సమస్య భవిష్యత్తులో రాకూడదు అనుకునే వారు చక్కెర ఉండే ఆహారాలు, శీతల పానీయాలు, వెన్న, నెయ్యి, కొబ్బరి నూనె, పామాయిల్ ఉత్పత్తులు, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను దూరంగా ఉంచాలి. మద్యం సేవించడం పూర్తిగా మానేయాలి. ఇలా చేయడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. వీటికి బదులుగా బ్లాక్ టీని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా మన కాలేయంలో 5 శాతం మాత్రమే కొవ్వు ఉండాలి. దీని కంటే ఎక్కువ కొవ్వు ఉండడం వల్ల ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఈ సమస్య కారణంగా కాలేయం ఉండాల్సిన దాని కంటే పెద్దగా ఉంటుంది. సాధారణ అల్ట్రాసౌండ్ ద్వారా ఫ్యాటీలివర్ సమస్యను గుర్తించవచ్చని వైద్యులు చెబుతున్నారు. కాలేయంలో కొవ్వు



పేరుకుపోయినప్పుడు హెపాటిక్ స్టీటోసిస్ అని కూడా పిలువబడే ఫ్యాటీలివర్ సమస్య తలెత్తుతుంది. ఈ స్థితిలో కాలేయ కణాల్లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. అదనంగా ఉండే ఈ కొవ్వు కాలేయ కణాల విధులకు ఆటంకం కలిగిస్తుంది. ఈ సమస్య ఎక్కువగా మద్యం సేవించడం వల్ల వస్తుంది. అలాగే ఊబకాయం, మధుమేహం కారణంగా జీవక్రియలు సరిగ్గా పనిచేయవు. దీని వల్ల కూడా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఈ ససమస్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తుంది. ఇటీవల కాలంలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్ గా ఉన్న సమస్య పేరును మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ అసోసియేటెడ్ స్టీటోసిస్ లివర్ డిసీజ్ గా మార్చారు. అదే విధంగా చాలా మంది తమకు ఫ్యాటీలివర్ సమస్య ఉన్నదని కూడా గుర్తించలేరు. ఈ సమస్య ఎటువంటి లక్షణాలను చూపించదు. భోజనం చేసిన తరువాత కాలేయం ఉన్న చోట కొద్దిగా అసౌకర్యం వంటి భావన కలుగుతుంది. అలాగే ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలేయ ఆరోగ్యం మరింతగా దెబ్బతినే చికిత్స కూడా కష్టతరంగా మారుతుంది. కనుక ఫ్యాటీలివర్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండడం వల్ల ఫ్యాటీలివర్ సమస్య తగ్గడంతో పాటు రాకుండా కూడా ఉంటుందని వైద్యులు సలహా ఇస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారిని వేధిస్తున్న అనారోగ్య సమస్య ఫ్యాటీ లివర్. ఒక్కప్పుడు మద్యం ఎక్కువగా తీసుకునే వారిలో మాత్రమే ఈ సమస్య ఉండేది. కానీ ఇప్పుడు మద్యం తాగని వారిలో కూడా మనం ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. మారుతున్న జీవన శైలి.. ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు కారణంగా మారుతున్నాయి. ఇది శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంతో పాటు దీని లక్షణాలను ముందుగా గుర్తించడం కూడా చాలా అవసరం. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో లక్షణాలు ప్రారంభ దశలో కీలకం. ఈ సమస్యతో బాధపడే వారు ఊహించని విధంగా బరువు పెరుగుతారు. పొట్ట చుట్టూ అధికంగా కొవ్వు పేరుకుపోవడం అంతర్లీనంగా ఉన్న కాలేయ సమస్యలను కూడా సూచిస్తుంది. రక్తంలో పెరిగిన చక్కెరలు ఫ్యాటీ లివర్ సమస్యను కూడా సూచిస్తాయి. ఫ్యాటీ లివర్ జీవక్రియలను దెబ్బతీయడంతో పాటు కాలేయ పనితీరు మందగించేలా చేస్తుంది. దీంతో ఇన్సులిన్ నిరోధకత పెరిగి రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీంతో, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే కాలేయ పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం అవసరం. ఎప్పుడూ నీరసంగా ఉండడం.. అలసట కూడా ఫ్యాటీ లివర్ కి ఒక సంకేతమే. ఫ్యాటీ లివర్ కారణంగా కాలేయ పనితీరు తగ్గుతుంది. దీంతో ఎప్పుడు అలసటగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారిలో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి.

# అస్తవ్యస్తంగా నీటి పథకాల నిర్వహణ

## నిధుల్లేక సక్రమంగా జరగని రక్షిత నీటి సరఫరా.. మోటార్లు మరమ్మతులకు గురికావడంతో ఇబ్బందులు



**అనకాపల్లి,పతాకం న్యూస్:** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగియడం, సాధారణ నిధుల కొరత వంటి కారణాలతో గ్రామీణ రక్షిత నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) పథకాల నిర్వహణ ప్రశ్నార్ధకంగా మారింది. పథకాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయతీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో మోటార్ల మరమ్మతులు, పైపులైన్ లీకేజీల నివారణ, విద్యుత్ బిల్లుల చెల్లింపులు కూడా పంచాయతీలకు భారంగా మారింది. జిల్లాలో అధికారుల గణాంకాల ప్రకారం 15,938 చేతి పంపులు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా వృథాగా దర్శనమిస్తున్నాయి. పీడబ్లూఎస్ పథకాలు 1,850, సీపీడబ్ల్యూఎస్ పథకాలు 27 ఉండగా, వీటి ద్వారా 359 గ్రామాలకు రక్షిత నీరు అందిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. కాగా గత కొన్నేళ్లుగా నిర్వహణ లేక ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీల పరి?ధిలోని రక్షిత నీటి ట్యాంకర్లు నిర్వహణకు నోచుకోకపోవడంతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. కొన్నిచోట్ల రక్షిత ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల మండలాల్లో రక్షిత పథకాల నిర్వహణకు నిధుల కొరత వేధిస్తోంది. సబ్బవరం మండలం ఎ.సిరసపల్లి గ్రామంలో నీటి ట్యాంకు నిర్వహణ లేక నెల రోజులుగా నిరుపయోగంగా ఉంది. మిగిలిన మండలాల్లో రక్షిత పథకాలకు సంబంధించిన మోటార్లు తరచూ కాలిపోవడం, పైపులైన్లు పాడవడం, నిల్వ ట్యాంకులు దెబ్బతినడం సర్వసాధారణంగా మారిపోయింది. వీటి నిర్వహణకు ఈ ఏడాది వేసవిలో జిల్లాలో అన్ని పంచాయతీలకు రూ.1.5 కోట్లు అవసరమని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిధులు వస్తాయని భావించి అనేక పంచాయతీల్లో ఇప్పటికే పనులు కూడా చేపట్టారు. కానీ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు నిర్వహణ నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీలు రక్షిత నీటి సరఫరా విషయంలో చేతులెత్తేస్తున్నాయి. కొన్నిచోట్ల ప్రత్యేకాధికారులు చొరవ తీసుకొని నీటి పథకాలకు మరమ్మతులు చేయిస్తున్నా, కాంట్రాక్టరుకు చెల్లింపులు జరగడం లేదు. దీంతో రక్షిత పథకాలు అరకొరగానే పనిచేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైనే నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం పొంచి వుంది. గతంలో నిర్వహణ ఖర్చుల కోసం గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసేవారు. ఆర్‌డబ్ల్యూఎస్ విభాగానికి సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహణకు నిధులు కేటాయింపులు జరిగేవి. ప్రస్తుతం పంచాయతీల్లో సాధారణ నిధుల కొరత, ఆర్‌డబ్ల్యూఎస్‌కు నిధులు విడుదల కాకపోవడంతో వేసవిలో నీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇబ్బందులు తప్పవని అధికారులు సైతం అంగీకరిస్తున్నారు. తక్షణమే ప్రత్యేక నిధులు విడుదలు చేసి, పథకాల మరమ్మతులు చేపట్టకపోతే రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర తాగునీటి సమస్య తప్పదని తెలుస్తోంది. జిల్లాలో నీటి పథకాల నిర్వహణపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనిల్‌కుమాం మాట్లాడుతూ రక్షిత నీటి పథకాల నిర్వహణ బాధ్యతలు పంచాయతీలే చూస్తున్నాయని తెలిపారు. కొన్ని రక్షిత పథకాలకు మేజర్ మరమ్మతు పనుల కోసం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామని, నిధులు రాగానే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం జిల్లాలో గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధులతో పథకాల నిర్వహణ బాధ్యతలు చూడాలని సూచించినట్టు ఆయన తెలిపారు.

## వాణిజ్య, ఆర్థిక సంబంధాల బలోపేతం



**చైనా:** ద్వైపాక్షిక వ్యూహాత్మక వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షులు జి జిన్‌పింగ్ నిర్ణయించారు. చైనా పర్యటనలో ట్రంప్ ఇక్కడి జోంగ్నాన్‌హై ప్రాంగణంలో జిన్‌పింగ్‌తో ఏకాంతంగా సమావేశమయ్యారు. ట్రంప్ జోంగ్నాన్‌హై చేరుకోగానే జిన్‌పింగ్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఆ ఇద్దరు దేశాధినేతలు నడుస్తూ మాట్లాడుకున్నారు, మధ్యమధ్యలో ఆగి తోటలోని చెట్లను, పువ్వులను చూసి ఆనందించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ..ట్రంప్ పర్యటన ఒక చారిత్రాత్మకమైన, మైలురాయి వంటిదని పేర్కొన్నారు. వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనా-అమెరికా సంబంధాన్ని నిర్మించుకోవాలనే కొత్త దృక్పథాన్ని ఇరుపక్షాలు నిర్దేశించుకున్నాయని ఆయన తెలిపారు. అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై సంప్రదింపులు, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి కూడా ఇరుపక్షాలు అంగీకరించినట్లు చెప్పారు.ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్పగా చేయాలని ఆశిస్తుండగా, తాము చైనా ప్రజలను జాతీయ పునరుజ్జీవనం వైపు నడిపించడానికి అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు. కాగా జోంగ్నాన్‌హై సందర్శించడానికి తనను ఆహ్వానించినందుకు జిన్‌పింగ్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. తన చైనా పర్యటన చాలా విజయవంతమైందని, ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, మరచిపోలేనిదని ట్రంప్ అన్నారు. కాగా ప్రపంచంలోనే అత్యంత రహస్యమైన, శక్తిమంతమైన రాజకీయ కాంపౌండ్లలో జోంగ్నాన్‌హై పేరు గడిచింది. జిన్‌పింగ్ నివాసం ఉండే ఈ ప్రాంగణంలో విదేశీ నేతలకు ఆతిథ్యమివ్వడం అత్యంత అరుదు. అలాంటిది ఇప్పుడు ట్రంప్ ను ఇక్కడికి ఆహ్వానించడం ఆసక్తికరంగా మారింది. 'జోంగ్నాన్‌హై' అంటే.. మధ్య, దక్షిణ సముద్రాలను కలిపే వారధి అని అర్థం. ఈ కాంపౌండ్‌లోని సరస్సులు ఒకదానితో ఒకటి అనుసంధానించి ఉండటంతో దీనికీ పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతారు. కాగా ట్రంప్‌తో జరిగిన సమావేశపు ప్రారంభ ఉపన్యాసంలో జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు శారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా గత శతాబ్దంలో ఎన్నడూ చూడని గొప్ప మార్పులు చోటుచేసుకుంటున్నాయి అని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రపంచ వ్యవస్థ క్రమంగా ముగుస్తోందన్నారు. అమెరికా క్షీణిస్తున్న దేశంగా అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై ట్రంప్ కూడా స్పందించాల్సివచ్చింది. జిన్‌పింగ్ చేసిన వ్యాఖ్యలు 100 శాతం కరెక్ట్ అని, అయితే మాజీ ప్రెసిడెంట్ జో బైడెన్ నాలుగేళ్ల పాలనలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు జరిగిన భారీ నష్టాన్ని ఉద్దేశించే జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారని ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. నిద్ర మత్తులో బైడెన్ పాలన సాగించడంతో అమెరికా క్షీణించిన విషయం 100 శాతం సరైందేనన్నారు. తన హయాంలో అమెరికా మళ్లీ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక, సైనిక శక్తిగా ఆవిర్భవించిందని ట్రంప్ తెలిపారు.




## థాయ్‌లాండ్ ఓపెన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన సాత్విక్-చిరాగ్ జోడీ



థాయ్‌లాండ్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్-500 టోర్నీలో భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టి అద్భుత ప్రదర్శనలు కనబరుస్తోంది. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన సెమీ ఫైనల్ పోరులో మలేషియా జోడీ గో జెఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై 19-21, 22-20, 21-16 తేడాతో సాత్విక్-చిరాగ్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లారు. ఈ సీజన్‌లో తొలి ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకున్న జోడీగా నిలిచారు. ప్రపంచ నంబర్ 4 ర్యాంక్‌లో ఉన్న భారత జోడీ 19-21, 22-20, 21-16 తేడాతో మలేషియాపై గెలుపొందింది. గంటా 22 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో సాత్విక్-చిరాగ్ జోడీ అద్భుత పోరాట పటిమ కనబర్చింది. ఈ విజయంతో మలేషియా జోడీపై తమ హెడ్-టు-హెడ్ రికార్డును 8-2కు మెరుగుపరుచుకుంది. పీవీ సింధు, లక్ష్యసేన్ ఇప్పటికే ఈ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో భారత్ ఆశలన్నీ ఈ జోడీపైనే ఉన్నాయి. తొలి సెట్‌ను మలేషియా ప్లేయర్లు గో జెఫీ- నూర్ ఇజ్జుద్దీన్ 20-19 తేడాతో సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్న భారత జోడీ రెండో సెట్‌ను 22-20తో కైవసం చేసుకుంది. మ్యాచ్‌ను తేల్చే మూడో సెట్‌లో విజయం కోసం ఇరు జట్లూ తీవ్రంగా శ్రమించాయి. అయితే సాత్విక్-చిరాగ్ జోడీ దూకుడు ప్రదర్శించి 21-16తో సెట్‌ను గెలిచి.. ఫైనల్‌కు దూసుకెళ్లింది.

## చెన్నై సూపర్ కింగ్స్‌పై

# లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ విజయం



ప్లేఆఫ్స్ బెర్త్‌పై గంపెడాశలు పెట్టుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (38 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 90) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 7 వికెట్లతో ఘనవిజయం సాధించింది. లఖ్‌నవూ ఇప్పటికే రేసు నుంచి దూరమైన విషయం తెలిసిందే. అయితే సీఎ?సకే ప్రస్తుతం 12 పాయింట్లతో ఉండగా, మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాల్సిందే. అదే సమయంలో తమకు పోటీగా ఉన్న ప్రత్యర్థులు ఓడితేనే చెన్నై ముందుకెళుతుంది. ముందుగా చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తీక్ శర్మ (42 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 71), శివమ్ దూబే (16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 నాటౌట్), బ్రెవిస్ (16 బంతుల్లో 2 సిక్సర్లతో 25) రాణించారు. ఆకాశ్ సింగ్‌కు 3 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో లఖ్‌నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 188 పరుగులు చేసి గెలిచింది. ఇన్‌గ్లి?స (32 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 36), పూరన్ (17 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 32 నాటౌట్) ఆకట్టుకున్నారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా మార్ష్ నిలిచాడు.

ఈ పిచ్‌పై చెన్నై సవాల్ విసిరే స్కోరు చేసినా.. లఖ్‌నవూ ఓపెనర్ మార్ష్ వీర బాదుడుకు అది సరిపోలేదు. బంతి బ్యాట్‌ను తాకితే బౌండరీ అన్నట్టుగా సాగిన తన విధ్వంసానికి సీఎ?సకే బౌలర్లు చేష్టలుడిగిపోయారు. అన్షుల్ ఓవర్‌లో 6,6,6,6,4తో 28 రన్స్ రాబట్టగా.. తర్వాతి ఓవర్‌లో 4,4,6తో 21 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. అటు పవర్‌ప్లేలోనే లఖ్‌నవూ 86 పరుగులతో జట్టు గెలుపు దిశగా సాగింది. ఆ తర్వాత స్పిన్నర్ నూర్ రన్స్‌ను కాస్త కట్టడి చేసినా మిగతా బౌలర్లలో ఓపెనర్ల జోడీ వేగం చూపింది. అయితే ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి 12వ ఓవర్‌లో చెక్ పడింది. ఇన్‌గ్లి?సను ముకేశ్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 70 బంతుల్లో 135 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ వెంటనే మార్ష్ రనౌటవడంతో రెండు బంతుల్లోనే ఈ ఇద్దరూ వెనుదిరిగినట్టయ్యింది. అబ్దుల్ సమద్ (7) నిరాశపర్చడంతో లఖ్‌నవూ ఆచితూచి ఆడింది. క్రీజులో పూరన్ ఉన్నా భారీ షాట్లకు వెళ్లలేదు. కానీ 17వ ఓవర్‌లో అతడు వరుసగా 4 సిక్సర్లతో 20 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు. టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై ఇన్నింగ్స్‌లో యువ బ్యాటర్ కార్తీక్ శర్మ అండగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే మెరుపులకు సీఎస్‌కే ఈ పిచ్‌పై సవాల్ విసిరే స్కోరందుకుంది.

అయితే ఆరంభంలో లఖ్‌నవూ ఎడమచేతి పేసర్ ఆకాశ్ సింగ్ టాపార్డర్‌ను వణికించాడు. ఓపెనర్ రుతురాజ్ (13)తో పాటు తొలి ఓవర్‌లోనే మూడు ఫోర్లతో అదరగొట్టిన ఓపెనర్ సంజూ శాంసన్‌ను వరుస ఓవర్లలో తనే పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో పవర్‌ప్లేలో జట్టు కేవలం 37 పరుగులే చేసి రెండు వికెట్లు కోల్పోయింది. గత మ్యాచ్‌లో భీకర ఫామ్ చాటుకున్న ఉర్విల్ (6)ను కూడా ఆకాశ్ అవుట్ చేయడంతో చెన్నై కష్టాల్లో పడినట్టు అనిపించింది. ఈ స్థితిలో యువ ఆటగాళ్లు కార్తీక్-బ్రెవిస్ సమన్వయంతో ఆడారు. బ్రెవిస్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచి జోరు చూపాడు. అటు ప్రిన్స్ ఓవర్‌లో కార్తీక్ రెండు సిక్సర్లతో 16 రన్స్ రాబట్టాడు. అలాగే షమి ఓవర్‌లో మరో సిక్సర్‌తో 34 బంతుల్లో కార్తీక్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కానీ అదే ఓవర్‌లో బ్రెవిస్ క్యాచ్ అవుట్ కావడంతో నాలుగో వికెట్‌కు 44 బంతుల్లోనే 70 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు కార్తీక్ మాత్రం స్పిన్నర్ షాబాజ్ ఓవర్‌లో 6,4,4తో చెలరేగి అతడికే చిక్కాడు. డెత్ ఓవర్లలో దూబే, ప్రశాంత్ (13 నాటౌట్) ఇబ్బందిపడ్డారు. ఎట్టకేలకు 19వ ఓవర్‌లో చెరో ఫోర్‌తో 11 పరుగులు రాగా.. చివరి ఓవర్‌లో దూబే చెలరేగి 6,4,4,6తో 23 రన్స్ రాబట్టడంతో స్కోరు 180 దాటగలిగింది.




# 18న ముంబైలో 'పెద్ది' గ్రాండ్ ఈవెంట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' ప్రమోషన్ల విషయంలో చిత్రబృందం సరికొత్త వ్యూహంతో ముందుకు వెళుతోంది. తెలుగు సినిమాలను హిందీలో ప్రమోట్ చేయడానికి సాధారణంగా బాలీవుడ్ స్టార్లను ఆహ్వానిస్తారు. కానీ, 'పెద్ది' మేకర్స్ ఆ సంప్రదాయాన్ని పక్కనపెట్టి, భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని రంగంలోకి దించుతున్నట్టు సమాచారం. ఈ నెల 18న ముంబైలో జరగనున్న 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ధోనీని ముఖ్య అతిథిగా తీసుకువచ్చేందుకు చర్చలు చివరి దశలో ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

గ్రామీణ నేపథ్యంలో నడిచే ఒక స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' మూవీ. అందుకే ఈ సినిమా స్ఫూర్తికి ధోనీయే సరైన వ్యక్తి అని, ఆయన హాజరైతే సినిమాకు దేశవ్యాప్తంగా భారీ మైలేజ్ వస్తుందని చిత్రబృందం భావిస్తోంది. ఈ సినిమాలో క్రికెట్, రెజ్లింగ్ వంటి క్రీడలకు ప్రాధాన్యం ఉంది. ఇప్పటికే టీజర్లలో ఈ అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఒకవేళ అన్నీ అనుకున్నట్టు జరిగితే, ఒకే వేదికపై రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ కనిపించడం ఇటు సినీ అభిమానులకు, అటు క్రికెట్ ప్రేమికులకు కనుల పండుగ అవుతుంది. ఇక, మూవీలోని ఈ పాత్ర కోసం రామ్ చరణ్ ప్రత్యేకంగా క్రికెట్, రెజ్లింగ్‌లో శిక్షణ కూడా తీసుకున్నారు. ఒక క్రీడాకారుడిగా చరణ్ నటిస్తున్న తొలి సినిమా కావడంతో ధోనీ రాక సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఈవెంట్‌కే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాలకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మే 18 నుంచి జూన్ 2 మధ్య ముంబై, భోపాల్, బెంగళూరు సహా మొత్తం 8 ప్రధాన నగరాల్లో ప్రమోషన్లు జరగనున్నాయి. ఈ ప్రమోషన్ల కోసం రామ్ చరణ్ విస్తృతంగా పర్యటించనున్నారు. త్వరలోనే ధోనీ రాకపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# లవ్ - రిలేషన్‌పై తమన్నా సంచలన వ్యాఖ్యలు



నేటి యువతకు ప్రేమ, సంబంధం (రిలేషన్) అంటే ఏంటో తెలియదని హీరోయిన్ తమన్నా అంటున్నారు. విజయ్‌వర్మకు బ్రేకప్ చెప్పినప్పటి నుంచి, సమయం దొరికిన ప్రతిసారి ఇలా ఏదో ఒక లెక్చర్‌ను తమన్నా ఇస్తూనే ఉంది. ఆమె లెక్చర్ వింటుంటే.. ఇందులోనే ఆమె బ్రేకప్‌కి కారణం ఉందా? అని అనిపించేలా ఉంటుందంటే, అతిశయోక్తి కానే కాదు. అసలెందుకు విజయ్ వర్మతో బ్రేకప్ అయిందనే విషయం ఇప్పటి వరకు రివీల్ చేయని తమన్నా.. ప్రేమ ఒక్కరికే, ఒక్కరితోనే ఉండాల్సిన అవసరం లేదని, ఎన్నిసార్లైనా ప్రేమలో పడవచ్చంటూ.. సరికొత్త అర్థాన్ని యువతకు తెలియజేస్తోంది.

తాజాగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. "ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ ఉంటుంది. అది ఒక్కసారి మాత్రమే కాదు.. పలుమార్లు పుడుతుంది. అదే నిజమైన ప్రేమ. నేటితరం యువతకు లవ్, రిలేషన్ అంటే ఏంటో తెలియదు. మరికొందరు గందరగోళానికి గురవుతుంటారు. ఒక వ్యక్తిని నిజంగా ప్రేమించాలని భావిస్తే.. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మన భావాలను బలవంతంగా రుద్దడం ద్వారా ప్రేమను నిరూపించుకోలేరు. ప్రేమ అనేది ఒకే ఒకసారి అనుభవంగా ఉండాల్సిన పనిలేదు. అది జీవితంలో అనేకసార్లు జరగాల్సిన ప్రేరణ. అది బ వి ా ర ం గ ం గా హావభావాల ద్వారా వ్యక్తపరిచేది కాదు. భావోద్వేగపరంగా అంతర్లీనంగా పుడుతుంది" అని పేర్కొన్నారు. ఆమె మాటలు చూస్తుంటే.. ప్రేమ విషయంలో ఆమె స్వేచ్ఛను కోరుకుంటుందనే విషయం అర్థమవుతోంది. ఈ స్వేచ్ఛ కారణంగానే విజయ్ వర్మకు ఆమె బ్రేకప్ చెప్పిందా? అసలు పెళ్లి వరకు వెళ్లిన ఈ జంట.. సడెన్‌గా విడిపోవడానికి కారణం ఏమై ఉంటుంది? తమన్నాని విజయ్ వర్మ అనుమానించాడా? లేక మరేదైనా కారణం ఉందా? అనేది మాత్రం తెలియాల్సి ఉంది. పైన ఆమె చెబుతున్న మాటలను చూస్తుంటే.. కచ్చితంగా ఏదో మెసేజ్ అయితే తమన్నా ఇస్తుందని మాత్రం అనిపిస్తోంది.




# 29 న 'మరీచిక' రిలీజ్



బీ ఫేమ్ విరాజ్ అశ్విన్ హీరోగా సతీష్ కాసెట్టి దర్శకత్వం వహించిన చిత్రం మరీచిక. అనుపమ పరమేశ్వరన్, రెజీనా కసాండ్రా హీరోయిన్స్ గా నటించిన ఈ చిత్రాన్ని చిలకా బ్యానర్ పై రాజీవ్ చిలక, మేఘ చిలక నిర్మించారు. ఇక ఈ సినిమాకు ఇళయరాజా సంగీతం అందించారు. ఇప్పటికే మరీచిక నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టు కుంటుంది. సైకలాజికల్ థ్రిల్లర్ గా ఈ సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది.

కథ విషయానికొస్తే.. సంజు( విరాజ్ అశ్విన్ ) ని అనుపమ ప్రేమిస్తుంది. ఆ విషయం తనకు చెప్పాలనుకుంటుంది. ఏంటో అమాయకంగా.. విలేజ్ లుక్ తో ఉండడంతో చెప్పడానికి భయపడుతుంది. ఇక అప్పుడే అమెరికా నుంచి మరీచిక( రెజీనా) ఇండియా వస్తుంది. ఆమె తెలుగు రాక ఇబ్బందిపడుతుంటే అనుపమనే హెల్ప్ చేస్తుంది. అలా ఫ్రెండ్స్ అయ్యాక సంజును మరీచికకు పరిచయం చేస్తుంది. అయితే మరీచిక, సంజు ప్రేమించుకుంటారు. అది చూసి అనుపమ తట్టుకోలేకపోతుంది. అలా ఒకరోజు సంజును మరీచిక చంపేయడం అనుపమ చూస్తుంది. ఆ విషయాన్నీ పోలీసులు నమ్మరు. అసలు మరీచిక ఎవరు.. ? సంజు ఎవరు.. ? అనుపమ ఎందుకు అలా బిహేవ్ చేస్తుంది.. ? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

సినిమా మొత్తం అనుపమ చుట్టూనే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. రెండు షేడ్స్ లో ఆమె నటన నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు. ఇక సినిమాకు హైలైట్ అంటే ఇళయరాజా సంగీతం. మొత్తానికి ట్రైలర్ తోనే సినిమాపై హైప్ క్రియేట్ చేశాడు డైరెక్టర్. మే 29న మరీచిక రిలీజ్ కానుంది. మరి ఈ సినిమాతో అనుపమ ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**